# 'గురువుగారు'

'అనూరాధ'

ఆయనగారి తాలూకు చెప్పల్లాంటి పద, ప్రయోగరాశుల్ని నేను నోట కరుచుకుని తిరగలేదు.

ఆయన్ను వెంటబడి వోః ధూపం వేసి, శుశ్రూషచేసి ఆయన్ని మెప్పించి, ఎప్పుడో ఏనాడో వారికి నాపురాకృతపుణ్యపరిపాకం వలన అమాంతం ప్రేమ పొంగి బుస్సలు కొట్టగా ఆతరుణం కనిపెట్టి గురుకీలకాలు చెప్పించుకోనూ లేదు.

కన్యాశుల్కంలో కరటకశాస్త్రిశిష్యుళ్లాగా చిడప్పొక్కులు గోకి కాళ్లు పిసకనూ లేదు.

ఉన్నసంగతి చెప్పొద్దూ —

అంతో ఇంతో 'సాహిత్య - [illegible]ల' నాకున్నమాట నిజం: సాహిత్యంవిషయంలో వోః తీరనిదాహం ఉన్నమాటా వాస్తవమే. ఎన్నిరోజులు చదివినా ఆతృష్ణ తీరకపోవటమూ నిజమే. ఇదీ మహానుభావా నాకున్న లోటూ.

— నాకంటె పెద్దవాడు అనే గౌరవంతోటీ, సాహిత్యలోకంలో ప్రతిష్ఠితప్రతిష్ఠుడనే నమ్మకంతోటీ, ఆయనరచనలు నాకు అంతో యింతో బాగుండబట్టీ నేను ఆయనంటే పరిమితాదరాతిశయం చూపించిన మాట, చూపించేమాటా ముమ్మాటికీ నిజం.

కాని—

అంతమాత్రానికే వుత్తితి గురుగౌరవం తన కాపాడించుకోటం అంటేమట్టుకు చెప్పొద్దూ భలే కాలుకొస్తుంది. కొన్నాళ్లు కలిసి తిరగ్గానే — గురువూ — శిష్యుడూ ఐ, వెంకనే వొకరికి వొకరు పచ్చిగడ్డివేస్తే భగ్గుమనే స్థితికి రావటంమాత్రం

నాకు సుతరామూ యిష్టంలేదు. ఈ తట్టుగోల ఎంతదాకా దేకిందంటే గురుశిష్యభావం అంటేనే నాకు అరికాలిమంట నెత్తికొచ్చేదాకా వొచ్చింది.

మా కిద్దరికీ తొలిపరిచయం కాఫీహోటల్లో.

ఆనెల 'భారతి'లో నా వ్యాసమూ ఉంది. ఆయనకథా ఉన్నది. మేము పరస్పరం అప్పటికి ఎరిగున్నప్పటికీ — పరిచయాలు లేకపోబట్టి వొకరొక్కరం పలుకరించుకోటంలేదు.

ఆలోటు కాస్తా మా 'శ్రీ...' గారు తీర్చి యిహ కిందామీదా పడండి అన్నట్లు మాచేత వోః అంటే వోః అనిపించి చక్కాపోయారు. — అదెంత దుర్ముహూర్తమో-మరి తలవనితలంపుగా మళ్లీ మళ్లీ కాఫీతాగినట్టు లత కలిసి పెనేసుకునిపోయింది.

కొన్నాళ్లు మేం గుర్రం - కళ్లెం. శ్రావణం - భాద్రపదం. మైత్రావరుణులం, యుగళతారలం, కవలపిల్లలం. రోజూ సాయంత్రం కలుసుకోడం. షికారుకు వెళ్లి దారంతటా, సారస్వతవాతావరణంలో నేల విడిచిన సాము

చేసి, పట్టీలు కొట్టి ఎవరిగూటికి వారు చేరుకోడం మామూలైంది.

మావి రెక్కాడకపోతే డొక్కాడని స్థితిగతులు గనక ఠ్యూటీ తట్టతగలేసి — ఈగోడవల్లోకి దూకుతూండేవాళ్లం. ఐనా మాయిద్దరికీ బోలెడన్ని అభిప్రాయభేదాలు వొస్తూనేవుండేవి. నేనే వీలునుబట్టి తగ్గి — కాలానికి ఆక్సిజ నిస్తూవొచ్చేవాణ్ణి. ఆయన తత్వం మొదటినుంచీ వొకళే: తా నెక్కిరిస్తే హాస్యం: త న్నెక్కిరిస్తే ఇన్సల్ట్! ఇదీ. అంచేత నేను తగ్గుకొస్తూంట. ఆయనా ఇది కనిపెట్టి 'శిష్యుడు' మంచిదారి కొస్తున్నాడు అనుకుని వుండాలి.

వొరోజు తెలుగు సారస్వతం సంగతి వొచ్చింది. ఖర్మం చాలక అందులోనూ 'కథల — వ్యథ' వొచ్చింది. నా అభిప్రాయం అడిగితే

'అందరూ మహానుభావులే' అన్నాను.

"అః! అల్లాంటే ఎల్లాగోయ్ మటీ!"

"ఏం ఎంచేత కాగూడదూ!"

"అది కాదు. నీకు నచ్చిన మంచికథకుల్ని చెప్పూ?"

"దృష్టం కిమపి లోకేఽస్మి న్న నిర్దోష మనిర్గుణం!"

"అమ్మమ్మ! ఎంతమా టన్నావ్!"

"..........................

"చెప్పవోయ్ — మీకారు కుర్రవాళ్ల అభిప్రాయాలే కావాలి!"

"అంధరూ బాగానే రాస్తారండి!"

"పోనీ వ్యక్తుల పేర్లుగా కాక కథల పేర్లుగా చెప్పు."

"ఎల్లాఅయితేనేం- ఇదే. తేలిక! మీకూ ... మీకథల్లో — కోకడాబు చెయ్యరండి. అది మినహా మీకథలు ఫస్టూ". బాగానే ఉంటాయి."

"బాగానే వుంటాయీ - బాగా ఉండవూ..."

"..............."

"ఎన్నిసార్లు నీకు కాఫీ పోయించానోయ్! నాకథలన్నా మెచ్చుకోలేవు నువ్వూ..."

— నాక్కష్టం వేసింది కాఫీకీ — ...సంబంధ మేమిటీ...?

ఊరుకున్నాను యింకా యేమంటాడో అని.

"ఛ్ఛా! లోకంలో మంచి లేదోయ్! - ఊఁ! యింకా...?"

"దీక్షితులు, చలం, శిరోమణి, రామకృష్ణశాస్త్రి, శివరామశాస్త్రి, కుటుంబరావు...."

"అవును గానీ - దీక్షితులకథల్లో పెడగోగీ లేదూ?"

"ఆమాటకొస్తే - మీకథల్లో లేదూ!"

— చిన్నబుచ్చుకున్నాడు: యిహ తెగేట్టుంది. నా శాయశక్తులా ప్రయత్నించి సంభాషణ మార్చి యింకోలోకంలో పడ్డాము.

౨

'ఊఁహూఁ' ఇంతవర కొచ్చిందటే మొదలు. ఇదేమిట్రా ఇట్టా చేశావుటవరకూ అనిపించు కోడంవరకూ వొచ్చింది నా స్తితి.

ప్రతిస్నేహితుడూ నన్ను చూట్టంతోనే ఆషాఢభూతిని చూసినట్లు చూట్టం సాగించాడు మరి యామని ప్రచారం ఐందో...?

రామ్మూర్తి బెజవాల్లో కనబడి: ఏంరా? 'న—'ను పట్టుగుని 'నీవ్రూ బాగా రాస్తావు?' అన్నావుట. ఏం న్యాయం? అన్నాడు. అమ్మ-య్య పొగమబ్బులు విడిపోయాయి. ఇ-దా అనుకున్నాను. రామ్మూర్తి మళ్లా అందుకున్నాడు. "ఆయన వెంట పడి గురువుగారు గురువుగారని ... నువ్వూ ఏదో శాస్త్ర రాయగానే ముచ్చిలిగుంట చూపులు చూశావుట. ఆయన చెప్పుకుని వలవల. ప్ఛ్చ! బాగు ళ్లేదురా అబ్బీ..."

—ఎంతమందికని సంజాయషీ చెప్పను?

కాకినాల్లో అనంతం, తెనాల్లో కుటుంబరావ్రూ వొహాటేమిటీ? లోకం అంతా కోడై కూస్తుంటే—;

ఏమీ పాలుపోలేదు చెప్పొద్దూ...

—పనిమీద బందరు వెళ్లాలిసొచ్చింది. నిద్రపోతూన్న విడివిడికొంపలూ, కళ్లు నులుముకుంటూన్న బజార్లూ, శ్మశాననీరవంత్రో పశ్రలూ ఆవూరుఅంటే గుర్తుకొస్తై. శాస్త్రిగారింటికెళ్లాను. 'మంఛి – చెడ్డ' చెప్పుకునే చోటు శాస్త్రిగారంటే!

కలుసుకున్నప్పుడు స్మృతిలోకంలోకి పోయి కొన్ని సంవత్సరాలు వెనక్కు వెళ్లి కభుర్లు చెప్పుకుని కొన్ని సంవత్సరాలకు సరిపోయే నిషాహుషారు తెచ్చుకుంటాను ఆయనదగ్గర్నించి.

మేడమీద కూచ్చుని అగ్నిముఖంచేసి మాట్లాడుతున్నారు శాస్త్రిగారు. మాటా మాటామీద ఈ ప్రసంగమూ వచ్చింది ... ఉన్న దున్నట్లు చెప్పాను. ఆయన వొకటే నవ్వు. 'కాఫీ'!కి కథ మెచ్చుకోలేదేం ? కాపిటల్' అన్నాడు — — చాలా యిద య్యాడు. 'ఏమోయ్ పోనీ నువ్వోపని చెయ్యవోయ్! ఆయనరచనల్ని మెచ్చుకుంటే కాఫీ బాకీలు తీరుస్తాడేమో కనుక్కో-వోయ్. నేను సైతంసిద్ధపడతాను' అన్నాడు రావు, రాజూ వొచ్చారు అప్పుడే.—వాళ్లూ యీవిషయమే తెచ్చి శాస్త్రిగారు చెబితే నవ్వుకున్నారు.

మధ్యాహ్నం కాఫీతో గొంతుకతడపడానికి హోటలుకు పోతే అక్కడ 'న—' గారూ కలిశారు. ఎప్పుడొచ్చారంటే ఎప్పుడొచ్చా రనుకున్నాం. 'న–' తెల్లారుఝామున మల్లెపూవులా వున్నారు.

"ఇల్లా వున్నారేమండీ—?"

"ఈమధ్య కొంచెం సుస్తీచేసిందోయ్?" కొంటె ఊహ స్ఫురించింది.

"ఊఁహూఁ! అనుకుంటూ నేవున్నాను."

"ఏం? ఏం?"

హల్లో! అంటూ రామ్మూర్తీ, కుటుంబరావుతమ్ముడు కృష్ణమూర్తీ (సినీమాహాలు పనిమీద వొచ్చారట) కలిశారు.

కొంచెల్లో కొంటె — కృష్ణమూర్తి అందుకుని "మాష్టారూ! శిష్యుడు మళ్లీ ఎలా కలిశాడు?"

మాస్టారు వినిపించుకోలా.

"ఏమోయ్ ఎల్లా అనుకుంటున్నా వోయ్?"

—నవ్వాను.

"ఎందుకోయ్ నవ్వుతావ్? చెప్పూ?"

"అబ్బే — ఏం లేదండి."

"మా బాబుగా చెబ్దూ."

"మరేం లేదండీ! నాజాతకంలో గురువు మకరాన పరమనీచలో వున్నాడు. అంచేతో ఏమోమరి ... శిరోమణిని అడగాలి... నాకు గురువులు అచ్చిరాలేదు. — పైకి అనకూడని హంశ కాబట్టి ఎవరితోనూ చెప్పలేదు. భలానాశాస్త్రిగారు ... కాలం చేశారు. (తొంభైఏళ్లతోక్కు పోదూ మరి! అట్లా అతి కాను) నారాయణరావు గుంటూరుఉద్యోగం యేమయింది చెప్పండి? గడ్డాలశాస్త్రి గారి కూతురు లేచిపోలా? ప్ల్చ్! నాకు తెలుసండీ? బాబూ తెలుసు. పుస్తకంబట్టి ఛదువుకోకుండా శిష్యుణ్ణనుకున్నా, నాకు గురువులని ఎవ్వ రనుకున్నా ఏదో — దెబ్బ తింటూనే వొచ్చారు."

"మరి మీరుకూడా గురు - గౌరవానికి పోటీచేశా రామె."

"ఎప్పుడో జెడిసికొడుతుం దని అనుకుంటూ నే ఉన్నాను."

'న' గారు హడిలిపోయారు: రామ్మూర్తి, రావు, శాస్త్రీజీ ప్రళయ నిశ్శబ్దంతో లో లోపల నవ్వుతూన్నారు. కృష్ణమూర్తి ఉందుకుని" అది నిజమే: కొవ్వూరు చదవబోతే - ఏమయిందోయ్! మీ మాస్టర్ను గోదావరిలో మొసలిపట్టుకుందీ - ?" అంటూ రాజేశాడు!

మాస్టర్ గరికి తూర్పూ పడమరా తెలియలా -

'నాయనా! నా ప్రాణాలు నిలిచి - ఉద్యోగం పోకుండా ఉంటే - నీ గ్గురువును కాను బాబోయ్ శిష్యుణ్ణి' అంటూ చేతులు చ్చుకున్నాడు.

'శాస్త్రిగారు, గండం - గడిచిన 'టీపార్టీ కింద' బిల్లు మాస్టరుగారిచేతే యిప్పించాగు.